ప్రజావాణికి 22 ఫిర్యాదులు

కేపీహెచ్‌బీకాలనీ, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 22 ఫిర్యాదులు అందాయని జోనల్ ఏఎంసీ శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. టౌన్ ప్లానింగ్ విభాగంలో 13, ఇంజనీరింగ్‌కు ఆరు, హెల్త్ అండ్ శానిటేషన్‌లో రెండు, యూబీడీకి ఒకటి చొప్పున ఫిర్యాదులు వచ్చినట్టు ఆయన పేర్కొన్నారు. ప్రజావాణి ఫిర్యాదులపై ఆయా విభాగాల అధికారులు తక్షణమే స్పందించి సమస్యలను పరిష్కరించాలని ఏఎంసీ శ్రీకాంత్‌రెడ్డి ఆదేశించారు.

ఏడో ఫేజ్‌లో ఐక్యతా బైక్ ర్యాలీ


బైక్ ర్యాలీలో ఏడో ఫేజ్ ఇంటి యజమానులు

కేపీహెచ్‌బీకాలనీ, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ ఏడో ఫేజ్ సంక్షేమం కోసం ఐక్యతా బైక్ ర్యాలీ నిర్వహించినట్లు చిరునామ సత్యనారాయణ తెలిపారు. ఆస్పత్రులు, ఓయో రూమ్స్, కో-లివింగ్ రూమ్స్, బోర్డింగ్ అండ్ లాడ్జింగ్, ఫుట్‌పాత్‌లపై డబ్బాలు పుట్టగొడుగుల్లా వెలిశాయన్నారు. అవసరం మేరకు ఉంచి మిగతా వాటిని తొలగించడం, ఇక భవిష్యత్తులో కొత్తవి ఏర్పాటు కాకుండా చూడాలన్న ఏకైక లక్ష్యంతో గల్లీ గల్లీలో బైక్ ర్యాలీ నిర్వహించామన్నారు. అనంతరం సాయంత్రం సమావేశం ఏర్పాటు చేసి ఇంటి ఓనర్ల విజ్ఞప్తి మేరకు కలిసికట్టుగా ఉంటూ కాలనీ అభివృద్ధికి తోడ్పడుతామని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో అంజిబాబు, నరసింహులు, అనిల్, శర్మ, లక్ష్మీనారాయణ, నందేశ్వరరావు, శ్రీనివాస్, చైతన్య, వెంకట్, విజయకుమార్, కమలనాద్, రాజేంద్రప్రసాద్, చారి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

విగ్రహాల ఏర్పాటుకు విరాళాల అందజేత

- రూ.2లక్షల విరాళం అందజేసిన కూకట్‌పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ


భారీ విగ్రహాల ఏర్పాటు చేసేందుకు ఎమ్మెల్యే కృష్ణారావుకు విరాళం అందజేస్తున్న కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ

కూకట్‌పల్లి, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి సీతారామచంద్ర స్వామి దేవస్థానం ప్రధాన ద్వారానికి ఇరువైపులా 27 అడుగుల ఆంజనేయ స్వామి, గరుడ ఆళ్వార్ భారీ రాతివిగ్రహాలు ఏర్పాటు చేయనున్నారు. ఇందుకుగాను దాతల నుంచి విరాళాలు సేకరిస్తున్నారు. ఇందులో భాగంగా కూకట్‌పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ రూ.2 లక్షలు, మాధవరం రాంచంద్రారావు లక్ష రూపాయలను విరాళంగా కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకి అందజేశారు. దేవాలయ అభివృద్ధికి ప్రతిఒక్కరూ కృషిచేయాలనీ ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, మాజీ చైర్మన్ తులసీరావు, మూసాపేట మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కేరళ పీసీసీ ప్రెసిడెంట్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

ఫతేనగర్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): కేరళ పీసీసీ ప్రెసిడెంట్ సుధాకరణ్‌ను ఫతేనగర్ కాంగ్రెస్ నాయకులు సోమవారం కలిశారు. హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ హోటల్‌లో బస చేసిన ఆయనను టీపీసీసీ సెక్రెటరీ సూరజ్ తివారీ, టీపీసీసీ ఓబీసీ రాష్ట్ర కోఆర్డినేటర్ రాజూ ముదిరాజ్, శివాలయం ట్రస్ట్ మెంబర్ కంచి రాజ్‌కుమార్ సుధాకర్‌కు పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

యువతకు ఉజ్వల భవిష్యత్తు

- జోగినపల్లి కృష్ణారావు సంతాపసభలో జయప్రకాశ్ నారాయణ



మాట్లాడుతున్న లోక్‌సత్తా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు జయప్రకాశ్‌నారాయణ

కేపీహెచ్‌బీకాలనీ, బాలానగర్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): యువత కష్టపడి అవకాశాలను అందిపుచ్చుకుంటే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని లోక్‌సత్తా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు జయప్రకాశ్‌నారాయణ సూచించారు. తాను పార్టీ స్థాపించినప్పుడు ఐదేళ్లలో దేశం అభివృద్ధి వైపు పరుగులు పెడుతుందని నమ్మానని, కానీ ప్రస్తుతం మరో యాభై ఏళ్లు పట్టేటట్టు ఉందని ఆయన అన్నారు. లోక్‌సత్తా పార్టీ నాయకుడు జోగినపల్లి కృష్ణారావు సంతాపసభను సోమవారం కేపీహెచ్‌బీలో నిర్వహించారు. సంతాపసభకు హాజరైన జేపీ నారాయణ మాట్లాడుతూ, ఎన్నికల్లో రూ.30-40కోట్లు ఖర్చు పెట్టే దుస్థితి పోవాలన్నారు. తాము పార్టీ స్థాపించినప్పుడు ప్రజలకు ఏదో మేలు చేయాలని తాపత్రయపడ్డామని, కాని తాము ఆశించిన స్థాయిలో ప్రజల్లో, పాలకుల్లో మార్పు తేలేకపోయామని జేపీ నారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. అవినీతి రహిత పాలన అందించేందుకు నేటి యువతకు మంచి అవకాశం ఉందని, నిరాశ, నిస్పృహకు లోనుకాకుండా లక్ష్యసాధన కోసం ముందడుగు వేయాలని సూచించారు. తమ పార్టీలో పనిచేసే వారంతా బాగా పనిచేశారని, ఇంటిపేరు కంటే ముందు లోక్‌సత్తా అనే బిరుదు సంపాదించుకున్నారని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఈ మేరకు జోగినపల్లి కృష్ణారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో లోక్‌సత్తా కటారి శ్రీనివాసరావు, శ్రీనివాసన్, సాంబిరెడ్డి, వెలగ శ్రీనివాస్, ఉపేంద్ర, కోటేశ్వరరావు, వీవీ రావు, వెంగళరావు, నాగిరెడ్డి తదితరులు ఉన్నారు.

మల్లమ్మ ఇంట్లో విషాద ఛాయలు

- అల్లాపూర్ చేరిన మృతదేహం
- 5కు చేరిన మృతుల సంఖ్య
- ఆస్పత్రుల్లో చేరిన క్షతగాత్రులు, అల్లాపూర్ రామారావు నగర్‌లో విషాదం
- కాశీ, అయోధ్య యాత్ర విషాదాంతం


ప్రమాదంలో గాయపడిన భూపాల్‌ను పరామర్శిస్తున్న స్థానికులు


దుర్ఘటనలో గాయపడిన కె.అరుణ


ప్రమాదం విషయాలను వివరిస్తున్న వరలక్ష్మి

అల్లాపూర్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): కాశీ, అయోధ్యల తీర్థయాత్రలు చేసుకుని హైదరాబాద్‌కు తిరిగి వస్తున్న వారి బస్సు జబల్పూర్‌లో అదుపు తప్పి పల్టీ కొట్టిన ఘటనలో కడపటి వార్తలు అందేసరికి మృతుల సంఖ్య ఐదుగురికి చేరింది. అల్లాపూర్ డివిజన్ వి.రామారావు నగర్‌కు చెందిన మల్లమ్మ (55) మృతి చెందిన విషయం, మిగతా 11 మంది యాత్రికులకు గాయాలయిన విషయం విదితమే. అయితే దుర్ఘటన తరువాత మృతిచెందిన వారిలో హైద్రాబాద్ వాసులెవ్వరూ లేరు. మల్లమ్మ మృతదేహంతో పాటు క్షతగాత్రులు సోమవారం వేకువజామున వి.రామారావునగర్‌కు చేరుకున్నారు. మల్లమ్మ ఇంటి వద్ద విషాద ఛాయలు అలముకోగా, కాలనీలో క్షతగాత్రులకు చికిత్సలు కొనసాగాయి.

కన్నీటి పర్యంతం

మృతిచెందిన మల్లమ్మ భర్త 15 ఏళ్ల క్రితం చనిపోగా ఇద్దరు కుమారులతో స్థానికంగా స్క్రాప్ దుకాణం నడిపిస్తుండేది. దీంతో ఆమె కుమారులు తమకు పెద్ద దిక్కు పోయిందంటూ కన్నీటి పర్యంతమయ్యారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ తిరుపతి(55) వెంగళరావు నగర్‌లో మెడికల్ షాపు నిర్వహిస్తుంటారు, తిరుపతికి వెన్నెముకవద్ద గాయంకాగా, ఆయన భార్యకు కూడా కుడి చేతికి గాయమవటంతో అమీర్‌పేట్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. మరో బాధితుడు కె.భూపాల్ (53), భార్య కె.అరుణకు కూడా స్వల్ప గాయాలయ్యాయి.

టూరిస్టు బస్సులో తిరుగు ప్రయాణం

తీర్థయాత్రలు ముగించుకుని తిరుగు ప్రయాణానికి సిద్ధమైన 12 మందిలో ఐదుగురికి మాత్రమే టిక్కెట్ కన్ఫర్మ్ అయింది. అందరూ కలిసి వచ్చారు, కలిసే తిరుగు ప్రయాణం చేద్దామనుకుని టూరిస్టు బస్సును నాగపూర్ వరకు బుక్ చేసుకుని పయనమయ్యారు. మార్గమధ్యలో ఆదివారం వేకువజామున బస్సు జాతీయ రహదారి నెం.30 జబల్పూర్ - నాగపూర్ మధ్యనుండగా రమణ్‌పూర్ వద్ద అదుపుతప్పి పల్టీ కొట్టింది. ప్రమాద సమయంలో స్లీపర్ బస్సులో అందరూ నిద్రిస్తున్నారని, మృతి చెందిన మల్లమ్మ మాత్రం మెలకువతో ఉందని, తాను కూడా బెర్తు మీద పడుకుని ఉంటే గాయాలతో బతికేదని సహ ప్రయాణికులు తెలిపారు.

ఫోన్లు, లగేజీ బస్సులోనే ఉండిపోయాయి



ప్రమాదం జరిగిన వెంటనే హైవేపై వస్తున్న లారీల డ్రైవర్లు సాయం అందించారని, సీల్డ్ బస్సు కావటం, తలుపు ఉన్న పక్కకు బస్సు ఒరిగి పోవటంతో తమ వస్తువులన్నీ (మొబైల్ ఫోన్లు, లగేజీ) బస్సులోనే ఉండిపోయాయని, షాక్‌లో ఉన్న తమకు బస్సు లోకి వెళ్లి వాటిని తీసుకోవాలన్న ఆలోచన వచ్చేలోపు తమను ఆస్పత్రికి తరలించారని క్షతగాత్రులు కే. భూపాల్ తెలిపారు.

- భూపాల్, జబల్పూర్ బస్సు దుర్ఘటనలో గాయపడిన వ్యక్తి

క్షయవ్యాధి నివారణకు కృషి

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు


ర్యాలీ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కేపీహెచ్‌బీకాలనీ, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): క్షయవ్యాధి నివారణకు తనవంతుగా కృషిచేస్తానని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రజలకు హామీనిచ్చారు. ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్యాధికారి డా.ఉమాగౌరి ఆధ్వర్యంలో రాందేవ్‌రావు హాస్పిటల్ వారు ర్యాలీ నిర్వహించారు.

ర్యాలీని కార్పొరేటర్ పగుడాల శిరీషబాబురావు, రాందేవ్‌రావు హాస్పిటల్ సీఈవో డా.యోబుతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వంతో పాటు స్వచ్ఛందసంస్థలు ముందుకు వచ్చి క్షయరోగులకు కావాల్సిన కిట్స్‌ను అందించడం అభినందనీయమన్నారు. టీబీని ప్రాథమిక దశలోనే గుర్తించి తెమడ పరీక్షలు చేయించడం ద్వారా వ్యాధివ్యాప్తిని అరికట్టవచ్చని ఎమ్మెల్యే కృష్ణారావు తెలిపారు. టీబీ వ్యాధి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా వైద్యాధికారి డా. ఉమాగౌరి ఉద్యోగులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం క్షయవ్యాధి నివారణకు కృషిచేస్తున్న సిబ్బందికి ఎమ్మెల్యే కృష్ణారావు పురస్కారాలు అందించారు.

ఈ కార్యక్రమంలో డా.శోభరాజ్, ఎన్టీపీ ప్రోగ్రాం వై.శ్రీదేవి, డీఈవో డా.కౌశిక్, డా.కమలాకర్, డా.అర్చన, డా.పద్మావతి, డా.మమత, డా. మతినక, డా.శ్రవణ్, మధురవాణి, సూపర్‌వైజర్ మోహన్, ఏజే కిషోర్కర్, శశిధర్‌రెడ్డి పాల్గొన్నారు.

నేడు గాయత్రినగర్ సంక్షేమసంఘం సభ్యుల ప్రమాణస్వీకారం

అల్లాపూర్ : గాయత్రినగర్ సంక్షేమ సంఘం నూతనకమిటీ ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని మంగళవారం చంద్రాగార్డెన్స్‌లో సాయంత్రం ఆరు గంటలకు నిర్వహించనున్నట్టు సంక్షేమసంఘం ప్రతినిధి జితేందర్ తెలిపారు. సోమవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అల్లాపూర్ డివిజన్ గాయత్రినగర్ సంక్షేమసంఘం నూతన అధ్యక్షుడిగా కృష్ణారావు, ఉపాధ్యక్షుడిగా ప్రేమ్‌కుమార్, ప్రధానకార్యదర్శిగా వెంకటరమణాచారి, సంయుక్త కార్యదర్శిగా విష్ణువర్ధన్‌రెడ్డి, కోశాధికారిగా శ్రీలతలు ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికైన విషయం తెలిసిందే.

ప్రమాణస్వీకార కార్యక్రమానికి కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్యఅతిథిగా, అల్లాపూర్ కార్పొరేటర్ సబీహ గౌసుద్దీన్, కాలనీ సంక్షేమసంఘాల ప్రతినిధులు హాజరవుతారని జితేందర్ చెప్పారు.


డీసీకి వినతి పత్రం అందజేస్తున్న అసోసియేషన్ సభ్యులు నర్సింగ్‌రావు గౌడ్, సురేంద్ర బాబు తదితరులు

ఆస్తి పన్ను ఒకేసారి కట్టలేం

డీసీకి ఎంఎస్ఎంఈ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల వినతి

బాలానగర్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): ఇరవై సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఆస్తిపన్ను ఒకేవిడతో కట్టలేమని, కొంత సమయమివ్వాలని ఎంఎస్ఎంఈ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మూసాపేట సర్కిల్ ఉపకమిషనర్‌ను కోరారు. ప్రాపర్టీ టాక్స్ కట్టనందుకు ఇటీవల అధికారులు బాలానగర్ కో ఆపరేటీవ్ ఎస్టేట్‌లో ఉన్న ట్రీనిటీ మెటల్ ఇండస్ట్రీని సీజ్ చేసిన విషయం తెలిసిందే. ఈ విషయంపై ఎంఎస్ఎంఈ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు సోమవారం మూసాపేట సర్కిల్ ఉపకమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, 47ఎకరాల ప్రభుత్వస్థలంలో షెడ్లలను అద్దెకు తీసుకుని వర్క్‌షాపులు, ఫ్యాబ్రికేషన్ పనులు చేసుకుంటున్నామని తెలిపారు. ఆస్తి పన్ను కట్టలేదని కంపెనీ సీజ్ చేస్తే షెడ్లను అద్దెకు తీసుకుని నడుపుతున్నంతవారంతా జీవనోపాధి కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాపర్టీ టాక్స్‌విషయంపై అధికారులు పునరాలోచించి సీజ్ చేసిన కంపెనీని తెరిపించి కార్మికులకు న్యాయం చేయాలని వారు కోరారు. లేనిపక్షంలో షెడ్లను అద్దెకు తీసుకుని నడుపుకుంటున్న వారితో కలిసి జీహెచ్ఎంసీ కార్యాలయం ఎదుట నిరసన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు నర్సింగ్‌రావుగౌడ్, జనరల్ సెక్రెటరీ సురేంద్రబాబు, సభ్యులు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

కేపీహెచ్‌బీకాలనీ, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ ఆర్టీసీ బస్టాపులో 50 ఏళ్ల వ్యక్తి అపస్మారక స్థితిలో పడి ఉన్న ఘటన ఆదివారం జరిగింది. ఫిట్స్ వచ్చి పడిపోయి ఉంటాడని పెట్రోలింగ్ పోలీసులు భావించారు. మధ్యాహ్నం 2 గంటల సమయంలో సదరు వ్యక్తిని 108 అంబులెన్స్ ద్వారా గాంధీ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అదేరోజు సాయంత్రం 6 గంటలకు చికిత్స పొందుతూ ఆ వ్యక్తి మృతి చెందినట్లు డ్యూటీ డాక్టర్ ప్రకటించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. మృతుని సంబంధీకులు ఎవరైనా ఉంటే కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని కోరారు.

కులగణన సర్వే డబ్బులు వెంటనే చెల్లించాలి

బాలానగర్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఇటీవల చేపట్టిన కులగణన సర్వేకు సంబంధించిన డబ్బులను రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ టీచర్లకు వెంటనే చెల్లించాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం అంగన్‌వాడీ టీచర్లతో కలిసి మూసాపేట సర్కిల్ ఉపకమీషనర్ వంశీ కృష్ణకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు, అంగన్‌వాడీ టీచర్లు మాట్లాడుతూ కుల గణన కోసం అంగన్‌వాడీ టీచర్ల సేవలను వినియోగించుకున్న రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు డబ్బులు చెల్లించక పోవడం సిగ్గు చేటని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే డబ్బులు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు శంకర్, అంగన్‌వాడీ టీచర్లు సంగీత, పుష్ప, సావిత్రి, పద్మ, చందన, స్రవంతి, శశికళ, వాజిదా పాల్గొన్నారు.

వేర్వేరు ఘటనల్లో ఇద్దరి మృతి

- అనుమానాస్పద స్థితిలో మహిళ ఆత్మహత్య


భవాని (ఫైల్)

మియాపూర్, మార్చి24 (ఆంధ్రజ్యోతి): ఓ మహిళ అనుమానాస్పద స్థితిలో మృతిచెందిన సంఘటన మియాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మీర్జాన్‌పేట్ గ్రామానికి చెందిన అన్నమయ్య పద్మ దంపతుల కుమార్తె భవాని (20) అల్లాదుర్గంకు చెందిన అశోక్‌తో వివాహం జరిగింది. వీరు నగరానికి వచ్చి మియాపూర్ స్టాలిన్‌నగర్‌లో నివసిస్తున్నారు. వీరికి 8నెలల కుమార్తె ఉండగా, అశోక్ ప్లంబర్ పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో ఆదివారం సాయంత్రం 6గంటలకు భర్త అశోక్ రేషన్ బియ్యం తీసుకు రావడానికి బయటికి వెళ్లాడు. అయితే తిరిగి వచ్చి చూసే సరికి భవాని ఇంట్లో కిటికీకి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. స్థానికుల సాయంతో తలుపులు బద్దలుకొట్టి కిందకు దింపి చూడగా భవాని మృతిచెంది ఉంది. సమాచారం అందుకున్న మియాపూర్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. మృతురాలి తండ్రి భార్యభర్తల మధ్య మనస్పర్థలు తట్టుకోలేక తన కుమార్తె ఆత్మహత్య చేసుకుందని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

- మరో సంఘటనలో రెండో అంతస్తు నుంచి పడి ..


శ్రీనివాసరాజు

రెండవ అంతస్తుపై నుండి కిందపడి ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన మియాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని మయూరినగర్ దివ్యశక్తి అపార్ట్‌మెంట్‌లో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. పి.శ్రీనివాసరాజు (53) అపార్ట్‌మెంట్‌లోని ఫ్లాట్‌నెంబర్ 203లో కుటుంబ సభ్యులతో నివసిస్తున్నాడు. కాగా వాకింగ్ చేసేందుకు ఆయన బయటకు రాగా, రెండవ అంతస్తు నుండి కిందపడిపోయాడు. అక్కడ స్థానికులు చూసి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వెంటనే దగ్గరలోని ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. కొంతకాలంగా శ్రీనివాసరాజు అనారోగ్యంతో బాధపడుతున్నాడని, రెండవ అంతస్తు నుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడిఉంటాడని భార్య పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఇద్దరు గంజాయి విక్రేతల అరెస్ట్

1.30 కిలోల గంజాయి స్వాధీనం

హైదరాబాద్ సిటీ, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో గంజాయి విక్రయిస్తున్న ఇద్దరిని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది అరెస్ట్ చేశారు. జగన్‌మోహన్, అరుణ్‌కుమార్‌లు గత కొంతకాలంగా గంజాయి దందా చేస్తున్నారు. విశాఖ నుంచి గంజాయి కొనుగోలు చేసి నగరంలో విక్రయిస్తున్నారు. వీరి దందాపై పక్కా సమాచారమందుకున్న ఎక్సైజ్ ఎస్టీఎఫ్ బృందం వన్‌సిటీ వద్ద గంజాయి విక్రయించేందుకు వచ్చిన వీరిద్దరిని అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి 1.30 కిలోల గంజాయి, బైక్, రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు ఇలా ఉన్నాయి. టమాటా కేజీ రూ.11, వంకాయ రూ.18, బెండకాయ రూ.35, పచ్చిమిర్చి రూ.40, బజ్జిమిర్చి రూ.28, కాకరకాయ రూ.35, బీరకాయ రూ.28, క్యాబేజీ రూ.12, బీన్స్ రూ.45, క్యారెట్ రూ.23, గోబిపువ్వు రూ.18, దొండకాయ రూ.35, చిక్కుడుకాయ రూ.50, గోరుచిక్కుడు రూ.35, బీట్‌రూట్ రూ.17, క్యాప్సికం రూ.35, ఆలుగడ్డ రూ.23, కీర రూ.15, దోసకాయ రూ.23, సోరకాయ రూ.15, పొట్లకాయ రూ.18, కంద రూ.65, ఉల్లిపొరక రూ.35, ఉల్లిగడ్డ రూ.24, మామిడికాయ రూ.15-20, అరటికాయ రూ.8-9, చామగడ్డ రూ.40, ముల్లంగి రూ.4-5, చిలగడదుంప రూ.30, గుమ్మడికాయ రూ.30, నిమ్మకాయ రూ.50-60, మునగకాయ రూ.5-6, పచ్చిబఠాణి రూ.50, బొప్పాయి రూ.40, పుట్టగొడుగులు రూ.40, ఎండుమిర్చి రూ.160, అల్లం రూ.80, వెల్లుల్లి రూ.140, చింతపండు రూ.140, పండుమిర్చి రూ.80, ఉసిరి రూ.100, కరివేపాకు రూ.100, పర్వల్ రూ.60, పల్లికాయ రూ.50, లోబా రూ.25, కాకరకాయ రూ.60. పైన పేర్కొన్న ధరలు మంగళవారం ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.






రాయదుర్గం, గచ్చిబౌలి, కొండాపూర్ ప్రాంతాల్లో రహదారులపై చేరిన వరదనీరు, స్తంభించిన ట్రాఫిక్

భారీ వర్షం.. ట్రాఫిక్ ఇక్కట్లు

- శేరిలింగంపల్లి నియోజకవర్గంలో రోడ్లన్నీ జలమయం
- స్తంభించిన ట్రాఫిక్.. వాహనదారుల కష్టాలు

రాయదుర్గం, గచ్చిబౌలి, మార్చి24 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని రాయదుర్గం, గచ్చిబౌలి, మాదాపూర్, మియాపూర్, మదీనగూడ, శేరిలింగంపల్లి, కొండాపూర్ ప్రాంతాల్లో సోమవారం భారీ వర్షం కురిసింది. దీంతో రహదారులన్నీ వర్షం నీటితో జలమయమయ్యాయి. పలు ప్రాంతాల్లో వరదనీరు రోడ్లపై భారీగా చేరడంతో వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ద్విచక్రవాహన దారులు తడిసి ముద్దయ్యారు. వరదనీరు రోడ్లపై చేరడంతో గచ్చిబౌలి, రాయదుర్గం, లింగంపల్లి, కొండాపూర్, హఫీజ్‌పేట, మసీదుబండ, నల్లగండ్ల ప్రాంతాల్లో కురిసిన వర్షం వల్ల లోతట్టు ప్రాంతాలు మునిగిపోయాయి. కొండాపూర్ బొటానికల్ గార్డెన్స్‌రోడ్డుపై మోకాలు లోతు నీరు నిలిచిపోవడంతో ప్రజలు అవస్థలుపడ్డారు. కొండాపూర్ చౌరస్తా, గచ్చిబౌలి రాడ్‌సన్ హోటల్ ఎదురుగా, రోడ్డుపై వర్షపు నీరు నిలిచిపోయింది. వర్షంతో వాహనాలు నెమ్మదిగా వెళ్లడంతో నిమిషాల వ్యవధి ప్రయాణానికి కూడా గంటల సమయం పట్టింది. ట్రాఫిక్ సిబ్బంది ట్రాఫిక్‌ను క్లియర్ చేయడానికి చెమటోడాల్చి వచ్చింది. గత మూడు రోజులుగా వాతావరణం కొంత చల్లబడిందనే చెప్పవచ్చు.

సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

- సీడీఎస్ అనిల్‌చౌహాన్

అల్వాల్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): నేటి యుద్ధభూమిలో మనుగడ సాధించాలంటే నూతన సాంకేతికతను ఎప్పటికప్పుడు అందిపుచ్చుకోవాలని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్(సీడీఎస్) అనిల్‌చౌహాన్ అన్నారు. సికింద్రాబాద్ సీడీఎంలో హయ్యర్ డిఫెన్స్ మేనేజ్‌మెంట్-20లో చేరుతున్న అధికారులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. భద్రతా సవాళ్లను పరిష్కరించడానికి వేగంగా మారుతున్న సంప్రదాయేతర ముప్పును ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ ద్వారా వర్గీకరించి సాంకేతిక పురోగతిని సాధించే దార్శనిక నాయకత్వం గురించి తెలిపారు. దేశ జాతీయ భద్రతా వ్యూహాన్ని రూపొందించడంలో భారత సాయుధ దళాల పాత్ర ప్రాముఖ్యతను వివరించారు. సాయుధ దళాల కోసం విజన్ 2047 ఉమ్మడి సిద్ధాంతాలు, రక్షణ, సైనిక విధానాలు రోడ్డు మ్యాప్ దృక్పథాన్ని తెలిపారు. జనరల్ అనిల్ చౌహాన్ మిత్రదేశాల అధికారులతో సహా సీడీఎం అధ్యాపకులు, కోర్స్‌లో పాల్గొన్న అధికారులతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. కార్యక్రమంలో సీడీఎం కమాండెంట్ హర్ష్ చిబ్బర్, త్రివిధ దళాల అధికారులు పాల్గొన్నారు.

గోల్ఫ్ క్వార్టర్స్‌లో శ్రీనిధి డెక్కన్ వారియర్స్



ట్రోఫీని ఆవిష్కరిస్తున్న మధుసూదన్ రావు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): టీ9 గోల్ఫ్ టోర్నమెంట్‌లో శ్రీనిధి డెక్కన్ వారియర్స్ క్వార్టర్ ఫైనల్స్‌కు చేరింది. సోమవారం గచ్చిబౌలిలోని బౌల్డర్ హిల్స్‌లో మూడో రౌండ్ ముగిశాక నాలుగు గ్రూప్‌ల నుంచి తొలి రెండుస్థానాల్లో ఉన్న జట్లు నాకౌట్ పోటీలకు అర్హత సాధించాయి. శ్రీనిధితో పాటు బస్టర్స్, ఫాల్కాన్స్, కైన్, టుటోరూట్, క్రుసేడర్స్, సిమిట్రిస్, స్ట్రోమ్ జట్లు ట్రోఫీ కోసం పోటీ పడుతున్నాయి. క్వార్టర్ ఫైనల్స్ ముందు నిర్వాహకులు ఎన్ఆర్ఎన్ రెడ్డి, మధుసూదన్‌రావు ట్రోఫీని ఆవిష్కరించారు.


ముజాఫర్ హైమద్‌నగర్‌లో ఇఫ్తార్‌విందులో కార్పొరేటర్ శ్రీకాంత్

ముజాఫర్ హైమద్‌నగర్‌లో ఇఫ్తార్ విందు

మియాపూర్, మార్చి24 (ఆంధ్రజ్యోతి): మియాపూర్ ముజాఫర్ హైమద్ నగర్‌లో మైనార్టీ నాయకుల ఆధ్వర్యంలో సోమవారం ఇఫ్తార్‌విందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ముఖ్యఅతిథిగా హాజరై ముస్లింసోదరులతో కలిసి ప్రార్థనలు చేసిన అనంతరం ఇఫ్తార్ విందులో పాల్గొని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు జంగిర్, ఇబ్రహీం, యధుల్లా, రహిమత్, అల్లావుద్దీన్, మహబూబ్, ఖాజా, మినాజ్, గౌస్, సర్దార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి.. ప్రతి ఫిర్యాదునూ పరిష్కరించాలి

- జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి

గచ్చిబౌలి, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీ వెస్ట్‌జోన్ పరిధిలోని నాలుగు సర్కిళ్లల్లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల ఫిర్యాదులన్నింటినీ పరిష్కరించాలని జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం శేరిలింగంపల్లి చందానగర్, పటాన్‌చెరువు, యూసుఫ్‌గూడ సర్కిళ్లల్లో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజలు తమ సమస్యలను ఆయా ఉప కమిషనర్లకు వివరించారు. జోన్ పరిధిలోని నాలుగు సర్కిళ్లలో మొత్తం 48 ఫిర్యాదులు అందాయని, ముఖ్యంగా వాటిలో అత్యంత ప్రాధాన్యత గల సమస్యలను ముందు పరిష్కరించాలని కమిషనర్ అన్నారు. సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా పట్టణ ప్రణాళిక విభాగం, ఇంజనీరింగ్ సానిటేషన్, శాఖలపై ఎక్కువ ఫిర్యాదులు వచ్చినట్లు ఆయన వివరించారు. రోడ్ల ఆక్రమణపై తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సమస్యలు పరిష్కారమైన తర్వాత ఫిర్యాదు దారులకు తలియజేయాలని అన్నారు. జోనల్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో కూడా ఫిర్యాదులు వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అన్ని శాఖల విభాగాల అధికారులు పాల్గొన్నారు.


జనప్రియనగర్ ఫేజ్-5లో సమస్యలు పరిశీలిస్తున్న కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్

జనప్రియనగర్‌లో సమస్యలను పరిష్కరిస్తాం

మియాపూర్,మార్చి24(ఆంధ్రజ్యోతి): హఫీజ్‌పేట జనప్రియనగర్ ఫేస్-5లో అపార్ట్‌మెంట్ నందు పర్యటించిన స్థానికంగా నెలకొన్న సమస్యలను శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్ పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పక్కా ప్రణాళికతో గ్రేటర్ హైదరాబాద్ నగరాన్ని అభివృద్ధి చేసేందుకు కృషిచేస్తుందన్నారు. అన్ని కాలనీల్లో మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందన్నారు. జనప్రియనగర్‌లోని సమస్యలు త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర లేబర్‌సెల్ ఉపాధ్యక్షుడు నల్ల సంజీవరెడ్డి, వాటర్‌వర్క్స్ మేనేజర్ శ్రీధర్, నాయకులు మూర్తి, చిన్నబాబు, కోటేశ్వరరావు, అశోక్ పాల్గొన్నారు.


పాపిరెడ్డి కాలనీలో పారుతున్న డ్రైనేజీ

డ్రైనేజీ గబ్బు.. చూడండి సారూ

చందానగర్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి డివిజన్ పాపిరెడ్డి కాలనీలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉంది. బీరప్ప దేవాలయం నుంచి చెరువుకు వెళ్లే రహదారి పొడవునా మ్యాన్‌హోల్స్ నుంచి మురుగునీరు పొంగి రోడ్లపై పారుతోంది. దీంతో ఈ ప్రాంతం అపరిశుభ్రంగా మారింది. చిన్నారులు, వృద్ధులు, మహిళలు రాకపోకలు సాగించాలంటే ఇబ్బందులు పడుతున్నారు. దీనికి తోడు ఈప్రాంతం అపరిశుభ్రంగా మారి ఈగలు దోమలకు నిలయంగా మారింది. దీని నుంచి వచ్చే దుర్వాసన భరించలేకపోతున్నామని, ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.


ర్యాలీ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

క్షయవ్యాధి నివారణకు కృషి: కృష్ణారావు

కేపీహెచ్‌బీకాలనీ, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): క్షయవ్యాధి నివారణకు తన వంతుగా కృషిచేస్తానని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రజలకు హామీనిచ్చారు. ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్యాధికారి డా.ఉమాగౌరి ఆధ్వర్యంలో రాందేవ్‌రావు హాస్పిటల్ వారు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని కార్పొరేటర్ పగుడాల శిరీషబాబురావు, రాందేవ్‌రావు హాస్పిటల్ సీఈవో డా.యోబుతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వంతో పాటు స్వచ్ఛందసంస్థలు ముందుకు వచ్చి క్షయరోగులకు కావాల్సిన కిట్స్‌ను అందించడం అభినందనీయమన్నారు. టీబీని ప్రాథమిక దశలోనే గుర్తించి తెమడ పరీక్షలు చేయించడం ద్వారా వ్యాధివ్యాప్తిని అరికట్టవచ్చని ఎమ్మెల్యే కృష్ణారావు తెలిపారు. టీబీవ్యాధి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా వైద్యాధికారి డా. ఉమాగౌరి ఉద్యోగులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం క్షయ వ్యాధి నివారణకు కృషిచేస్తున్న సిబ్బందికి ఎమ్మెల్యే కృష్ణారావు పురస్కారాలు అందించారు.




రాయదుర్గం, గచ్చిబౌలి, కొండాపూర్ ప్రాంతాల్లో రహదారులపై చేరిన వరదనీరు, స్తంభించిన ట్రాఫిక్

భారీ వర్షం.. ట్రాఫిక్ ఇక్కట్లు

- శేరిలింగంపల్లి నియోజకవర్గంలో రోడ్లన్నీ జలమయం
- స్తంభించిన ట్రాఫిక్.. వాహన దారుల కష్టాలు

రాయదుర్గం, గచ్చిబౌలి, మార్చి24 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని రాయదుర్గం, గచ్చిబౌలి, మాదాపూర్, మియాపూర్, మదీనగూడ, శేరిలింగంపల్లి, కొండాపూర్ ప్రాంతాల్లో సోమవారం భారీ వర్షం కురిసింది. దీంతో రహదారులన్నీ వర్షం నీటితో జలమయమయ్యాయి. పలు ప్రాంతాల్లో వరదనీరు రోడ్లపై భారీగా చేరడంతో వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ద్విచక్రవాహన దారులు తడిసి ముద్దయ్యారు. వరదనీరు రోడ్లపై చేరడంతో గచ్చిబౌలి, రాయదుర్గం, లింగంపల్లి, కొండాపూర్, హాఫీజ్‌పేట, మసీదుబండ, నల్లగండ్ల ప్రాంతాల్లో కురిసిన వర్షం వల్ల లోతట్టు ప్రాంతాలు మునిగిపోయాయి. కొండాపూర్ బొటానికల్ గార్డెన్స్‌రోడ్డుపై మోకాలు లోతు నీరు నిలిచిపోవడంతో ప్రజలు అవస్థలుపడ్డారు. కొండాపూర్ చౌరస్తా, గచ్చిబౌలి రాడిసన్ హోటల్ ఎదురుగా, రోడ్డుపై వర్షపు నీరు నిలిచిపోయింది. వర్షంతో వాహనాలు నెమ్మదిగా వెళ్లడంతో నిమిషాల వ్యవధి ప్రయాణానికి కూడా గంటల సమయం పట్టింది. ట్రాఫిక్ సిబ్బంది ట్రాఫిక్‌ను క్లియర్ చేయడానికి చెమటోడాల్సి వచ్చింది. గత మూడు రోజులుగా వాతావరణం కొంత చల్లబడిందనే చెప్పవచ్చు.

మత సామరస్యానికి ప్రతీకలుగా ఇఫ్తార్ విందులు

గచ్చిబౌలి, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): రంజాన్ మాసంలో మైనార్టీ సోదరులు ఇచ్చే దావత్ ఏ ఇఫ్తార్ విందులు ప్రజల్లో సోదర భావాన్ని, మత సామరస్యాన్ని పెంపొందిస్తాయని ఎమ్మెల్యే ఆరికపూడి గాంధీ అన్నారు. ఆదివారం రాత్రి మాదాపూర్‌లో నవభారత్ కాలనీలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, కార్పొరేటర్ జగదీశ్వర్‌గౌడ్‌తో కలిసి గాంధీ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రంజాన్ మాసంతో అతి పవిత్రంగా జరుపుకునే ఈ పర్వదినాన్ని మైనార్టీలు నిష్ఠగా జరుపుకుంటారన్నారు. ఉపవాస దీక్షలు దైవప్రార్థనలతో సామరస్యం శాంతి సౌభ్రాతృత్వం వెల్లి విరుస్తాయని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పలువురు మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.


ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ జగదీశ్వర్‌గౌడ్

సోదరభావంతో

మియాపూర్, మార్చి24 (ఆంధ్రజ్యోతి): రంజాన్ మత సామరస్యానికి ప్రతీకని, సోదరభావంతో అందరు కలిసి సంతోషంగా జరుపుకునే పండుగని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. సోమవారం మాదాపూర్ నవభారత్‌నగర్‌లో నిర్వహించిన దావత్ ఏ ఇఫ్తార్ విందు కార్యక్రమంలో కార్పొరేటర్ జగదీశ్వర్‌గౌడ్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు.

వేర్వేరు ఘటనల్లో ఇద్దరి మృతి

- అనుమానాస్పద స్థితిలో మహిళ ఆత్మహత్య

మియాపూర్, మార్చి24 ఆంధ్రజ్యోతి): ఓ మహిళ అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన మియాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మీర్జాన్‌పేట్ గ్రామానికి చెందిన అన్నమయ్య పద్మ దంపతుల కుమార్తె భవాని (20) అల్లాదుర్గంకు చెందిన అశోక్‌తో వివాహం జరిగింది. వీరు నగరానికి వచ్చి మియాపూర్ స్టాలిన్‌నగర్‌లో నివసిస్తున్నారు. వీరికి 8నెలల కుమార్తె ఉండగా, అశోక్ ప్లంబర్ పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో ఆదివారం సాయంత్రం 6గంటలకు భర్త అశోక్ రేషన్ బియ్యం తీసుకు రావడానికి బయటికి వెళ్లాడు. అయితే తిరిగి వచ్చి చూసే సరికి భవాని ఇంట్లో కిటికీకి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. స్థానికుల సాయంతో తలుపులు బద్దలుకొట్టి కిందకు దింపి చూడగా భవాని మృతిచెంది ఉంది. సమాచారం అందుకున్న మియాపూర్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. మృతురాలి తండ్రి భార్యభర్తల మధ్య మనస్పర్థలు తట్టుకోలేక తన కుమార్తె ఆత్యహత్య చేసుకుందని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


భవాని (ఫైల్)


శ్రీనివాసరాజు మృతదేహం

మరో సంఘటనలో ...

రెండవ అంతస్తుపై నుండి కిందపడి ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన మియాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని మయూరినగర్ దివ్యశక్తి అపార్ట్‌మెంట్‌లో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం... పి.శ్రీనివాసరాజు (53) అపార్ట్‌మెంట్‌లోని ఫ్లాట్‌నెంబర్ 203లో కుటుంబ సభ్యులతో నివసిస్తున్నాడు. కాగా వాకింగ్ చేసేందుకు ఆయన బయటకు రాగా, రెండవ అంతస్తు నుండి కిందపడిపోయాడు. అక్కడ స్థానికులు చూసి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వెంటనే దగ్గరలోని ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. కొంతకాలంగా శ్రీనివాసరాజు అనారోగ్యంతో బాధపడుతున్నాడని, రెండవ అంతస్తు నుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని భార్య పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

దొంగతనానికి వచ్చి.. భవనం పై నుంచి కిందపడి వ్యక్తి మృతి

అఫ్జల్‌గంజ్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): ఓ కాంప్లెక్స్‌లో దొంగతనానికి వచ్చిన గుర్తుతెలియని వ్యక్తి ప్రమాదవశాత్తు భవనం పై నుంచి కిందపడి అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ సంఘటన బేగంబజార్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఆబిడ్స్ ఏసీపీ వెంకట్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ సమీపంలోని మనోరంజన్ కాంప్లెక్స్‌లోని రెండో అంతస్తులో అర్ధరాత్రి సమయంలో ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు మూసి ఉన్న గదిలోకి వెళ్లేందుకు ప్రయత్నించగా అలికిడి రావడంతో అక్కడ విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటీ వారు పట్టుకునేందుకు ప్రయత్నించారు. వారు భయంతో వేరే భవనంపైకి దూకేందుకు ప్రయత్నించగా ఓ వ్యక్తి ప్రమాదవశాత్తు కాలు జారి కిందపడ్డాడు. అతడి తలకు, ముఖానికి, కాళ్లకు, చేతులకు బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. స్థానికులు బేగంబజార్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. మొదట సోషల్ మీడియాలో హత్యగా ప్రచారం కావడంతో ఆబిడ్స్ ఏసీపీ వెంకట్‌రెడ్డి, బేగంబజార్ సీఐ విజయ్‌కుమార్, క్లూస్ టీమ్‌లు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలను సేకరించారు.


వివరాలను సేకరిస్తున్న పోలీసులు

కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించారు. ఈ ఘటనపై మరింత లోతుగా విచారించేందుకు సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నామని పోలీసులు తెలిపారు.

సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

సీడీఎస్ అనిల్‌చౌహాన్

అల్వాల్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): నేటి యుద్ధభూమిలో మనుగడ సాధించాలంటే నూతన సాంకేతికతను ఎప్పటికప్పుడు అందిపుచ్చుకోవాలని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) అనిల్‌చౌహాన్ అన్నారు. సికింద్రాబాద్ సీడీఎంలో హయ్యర్ డిఫెన్స్ మేనేజ్‌మెంట్-20లో చేరుతున్న అధికారులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. భద్రతా సవాళ్లను పరిష్కరించడానికి వేగంగా మారుతున్న సంప్రదాయేతర ముప్పును ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ ద్వారా వర్గీకరించి సాంకేతిక పురోగతిని సాధించే దార్శనిక నాయకత్వ గురించి తెలిపారు.

దేశ జాతీయ భద్రతా వ్యూహాన్ని రూపొందించడంలో భారత సాయుధ దళాల పాత్ర ప్రాముఖ్యతను వివరించారు. సాయుధ దళాల కోసం విజన్ 2047 ఉమ్మడి సిద్ధాంతాలు, రక్షణ, సైనిక విధానాలు రోడ్డు మ్యాప్ దృక్పథాన్ని తెలిపారు. ఈ సందర్భంగా జనరల్ అనిల్ చౌహాన్ మిత్రదేశాల అధికారులతో సహా సీడీఎం అధ్యాపకులు, కోర్స్‌లో పాల్గొన్న అధికారులతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. కార్యక్రమంలో సీడీఎం కమాండెంట్ హర్ష్ చిబ్బర్, త్రివిధ దళాల అధికారులు పాల్గొన్నారు.


త్రివిధ దళాల అధికారులతో అనిల్ చౌహాన్

మధ్య భారతంలో యుద్ధాన్ని ఆపాలి

- కేంద్ర ప్రభుత్వం, సీపీఐ మావోయిస్టు పార్టీ శాంతి చర్చలు జరపాలి
- పీస్ డైలాగ్ కమిటీ సదస్సులో పలువురు వక్తలు

రాంనగర్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): మధ్య భారతంలో జరుగుతున్న యుద్ధాన్ని వెంటనే ఆపాలని, కేంద్ర ప్రభుత్వం, సీపీఐ మావోయిస్టు పార్టీ బేషరతుగా కాల్పుల విరమణ ప్రకటించి శాంతి చర్చలు జరపాలని పలువురు వక్తలు కోరారు. సోమవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో పీస్ డైలాగ్ కమిటీ (శాంతి చర్చల కమిటీ) ఆధ్వర్యంలో మధ్య భారతంలో జరుగుతున్న యుద్ధాన్ని వెంటనే ఆపాలనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సదస్సులో ప్రొఫెసర్ హరగోపాల్, హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్, ప్రొఫెసర్ గోపాల్, ప్రొఫెసర్ పీఎల్.విశ్వేశ్వరరావు, సీనియర్ కమ్యూనిస్టు నాయకుడు కందిమల్ల ప్రతాపరెడ్డి, మాజీ ఎమ్మెల్యే క్రాంతి, చెరుకు సుధాకర్, న్యాయవాది వెంకన్న, ప్రొఫెసర్ జయకుమార్, జర్నలిస్ట్ దుర్గాప్రసాద్, జంపన్న, రాములు హాజరై మాట్లాడారు. దండకారణ్యంలోని ఆదివాసీ ప్రజలపై మావోయిస్టు పార్టీపై కేంద్ర ప్రభుత్వం కొనసాగిస్తున్న కగార్ అనే అంతిమ యుద్ధం ద్వారా మానవ హననం, రక్తపాతం కొనసాగుతుందన్నారు. ఈ కాల్పులు ప్రజాస్వామికవాదులు, లౌకికవాదులను కలవరపరుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై సుప్రీంకోర్టు సుమోటోగా స్వీకరించాలని వారు కోరారు.

ఇద్దరు గంజాయి విక్రేతల అరెస్ట్

1.30 కిలోల గంజాయి స్వాధీనం

హైదరాబాద్ సిటీ, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో గంజాయి విక్రయిస్తున్న ఇద్దరిని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది అరెస్ట్ చేశారు. జగన్‌మోహన్, అరుణ్‌కుమార్‌లు గత కొంతకాలంగా గంజాయి దందా చేస్తున్నారు. విశాఖ నుంచి గంజాయి కొనుగోలు చేసి నగరంలో విక్రయిస్తున్నారు. వీరి దందాపై పక్కా సమాచారమందుకున్న ఎక్సైజ్ ఎస్‌టీఎఫ్ బృందం వన్‌సిటీ వద్ద గంజాయి విక్రయించేందుకు వచ్చిన వీరిద్దరిని అరెస్ట్ చేశారు. వారి వద్ద 1.30 కిలోల గంజాయి, బైక్, రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

ఎమ్మెల్యేను కలిసిన మహిళా కమిటీ సభ్యులు

హైదర్‌నగర్, మార్చి24 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మహిళా కమిటీ సభ్యులు సోమవారం ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన సభ్యులను వారు అభినందించారు. అందరూ కలిసికట్టుగా పార్టీ బలోపేతానికి కృషిచేయాలని, అదేవిధంగా అర్హులందరికి ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని సూచించారు. కార్యక్రమంలో డివిజన్ ఉపాధ్యక్షురాలు సౌందర్య, పుట్టందేవి, జనరల్ సెక్రటరీ నాగలక్ష్మి, సుజాత, జాయింట్ సెక్రటరీగా లక్ష్మి, మణెమ్మ ఉన్నారు.

వేంకటేశ్వరస్వామి ఆలయ వేడుకల్లో ఎమ్మెల్యే

హైదర్‌నగర్, మార్చి24 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ శంషిగూడ శిల్ప బృందావన్‌లోని శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానం మూడవ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. సోమవారం ప్రత్యేక యాగాలు, స్వామివారి కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కల్యాణంలో ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, శిల్పాబృందావనం కాలనీవాసులు భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా రఘునాథ్‌యాదవ్ జన్మదిన వేడుకలు

గచ్చిబౌలి, మార్చి24(ఆంధ్రజ్యోతి): యువజన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు రఘునాథ్‌యాదవ్ జన్మదిన వేడుకలు సోమవారం మసీద్‌బండలోని ఆయన నివాసంలో ఘనంగా నిర్వహించారు. అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య ఆయన కేక్ కట్‌చేశారు. అనంతరం అభిమానులు కొండాపూర్ జిల్లా ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఆ తర్వాత రఘునాథ్‌యాదవ్ రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి శ్రీశైలం మల్లికార్జునస్వామిని దర్శించుకున్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి

గచ్చిబౌలి, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): అర్హులైన నిరుపేదలందరికి ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వాలని కోరుతూ సోమవారం శేరిలింగంపల్లిలో సీపీఐ నాయకులు డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. మండల కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ బస్తీల నుంచి కార్యకర్తలు తరలివచ్చి జాతీయ రహదారి నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా తరలివచ్చారు. మండల కార్యాలయం ముందు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఇండ్లు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి 15 నెలలు గడచినా అతీగతిలేదని ఆరోపించారు. వేలాదిమంది నిరుపేదలు దరఖాస్తులు చేసుకున్నారని వారిలో అర్హులను గుర్తించి వెంటనే ఇండ్లు కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేశారు

పార్కును కాపాడాలి

చందానగర్, మార్చి24(ఆంధ్రజ్యోతి): చందానగర్ సర్కిల్ పరిధిలో పలు కాలనీలోని పార్కులు నిరుపయోగంగా మారాయని వాటిని ప్రజలకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని జనసేన నాయకులు సోమవారం చందానగర్ సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఉప కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. సర్కిల్ పరిధిలోని హుడాకాలనీ, శాంతినగర్, శుభోదయ కాలనీలోని పార్కులు అధ్వాన్నంగా ఉన్నాయని, శుభోదయ కాలనీ పార్కుకు ఉన్న గోడను తొలగించి కొందరు కబ్జా చేస్తున్నారని వారి చెరనుంచి పార్కును కాపాడాలని కోరినట్లు జనసేన నాయకులు శ్రీనివాసరావు, నిరంజన్‌కుమార్,ప్రదీప్, శ్రీనివాసరావు తెలిపారు.

రూ.75 లక్షల మొండి బకాయిల వసూలు

గాజులరామారం సర్కిల్‌లో వన్ టైమ్ సెటిల్‌మెంట్‌కు మంచి స్పందన

కుత్బుల్లాపూర్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి) : గాజులరామారం సర్కిల్ పరిధిలో వన్ టైమ్ సెటిల్‌మెంట్‌కు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోంది. సర్కిల్‌లో గాజులరామారం, జగద్గిరి గుట్ట, చింతల్, సూరారం డివిజన్లున్నాయి. నాలుగు డివిజన్లలో మొత్తం 53,394 నివాసాలు, వ్యాపార సంస్థలు, పరిశ్రమలున్నాయి. అయితే మొత్తంలో సుమారు 10,586 మంది ఆస్తి పన్నులు చెల్లించడం లేదు. ఉప కమిషనర్ మల్లారెడ్డి నేతృత్వంలో ప్రతి ఒక్కరికి నోటీసులు అందజేసి పన్ను వసూళ్లకు ప్రణాళికతో ముందుకెళ్తున్నారు. అధికారులు, సిబ్బంది చొరవతో 750మంది పన్నులు చెల్లించేందుకు ముందుకు వచ్చారు. ఇప్పటివరకు రూ.75 లక్షల మొండి బకాయిలను అధికారులు వసూలు చేశారు. దీంతో ఉన్నతాధికారుల టార్గెట్‌ను రీచ్ కావడానికి ఇక్కడి సిబ్బందికి కాస్త ఉపశమనం లభించినట్లయింది. మిగతా వారికి కూడా మరోసారి నోటీసులు జారీ చేసి పూర్తిగా పన్నులు వసూలు చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు.

కొన్ని బకాయిలు రానట్లేనా..?

గాజులరామారం సర్కిల్ పరిధిలో కొన్ని సంవత్సరాలుగా పన్నులు చెల్లించని వారి నుంచి అధికారులు ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. అయితే పెండింగ్ పన్నుల్లో కొన్ని వసూలు కావని అధికారులు నిర్ధారణకు వచ్చినట్లు సమాచారం. అందులో దశాబ్దాల క్రితం నుంచి నివాసమున్న సమయంలో పన్నులు చెల్లించి ప్రస్తుతం ఆ ఇళ్లు కూలిపోగా అక్కడ ఎవరూ లేకపోవడంతో ఆ పన్నులు రాబట్టడం కష్టమే. అదే విధంగా కొన్ని ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించిన పన్నులు చెల్లించడంలేదని తెలుస్తోంది.


గాజులరామారం సర్కిల్ కార్యాలయం

చర్యలు తీసుకుంటాం



కొన్ని సంవత్సరాలుగా ఇంటి పన్నులు కట్టకుండా కొందరు ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు తెలిసింది. అందరికి నోటీసులు అందజేస్తాం. పన్నులు చెల్లించకుండా కాలయాపన చేస్తే ఉన్నతాధికారుల సూచన మేరకు కఠిన చర్యలు తీసుకుంటాం.

- మల్లారెడ్డి, డీసీ, గాజులమారం సర్కిల్

ట్రాఫిక్ జామ్.. ప్రజల ఇక్కట్లు

- పనిచేయని సిగ్నల్స్
- రోడ్డుదాటాలంటే కష్టమే
- పట్టించుకోని అధికారులు
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న వాహనదారులు

షాపూర్‌నగర్, మార్చి 24(ఆంధ్రజ్యోతి): పలు కూడళ్లలో ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం సమయాల్లో ట్రాఫిక్ సమస్యతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. బాలానగర్, సూరారం ప్రధాన రహదారిలో ఐడీపీఎల్, చింతల్, గాజులరామారం చౌరస్తా, రంగా భుజంగా థియేటర్స్ చౌరస్తా, షాపూర్‌నగర్, సబ్ స్టేషన్, జీడిమెట్ల బస్సు డిపో, సాయిబాబనగర్ చౌరస్తా, సూరారం చౌరస్తా, మల్లారెడ్డి ఆసుపత్రి తదితర కూడళ్లలో ట్రాఫిక్ జామ్‌తో వాహనదారులు, పాదాచారులు రోడ్డు దాటేందుకు ఇబ్బందులు పడుతున్నారు. షాపూర్‌నగర్‌లోని గాజులరామారం చౌరస్తా నుంచి గాజులరామారం వెళ్లే రహదారిలోని పలు చౌరస్తాల్లో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. ఈ రోడ్డులోని జగద్గిరిగుట్ట వెళ్లే ఫైవులైను రోడ్డు, ఖాజా పాన్‌షాప్ చౌరస్తా, ఉషాముళ్లపూడి చౌరస్తా, గాజులరామారం చౌరస్తాల్లో నిత్యం ట్రాఫిక్ జామ్ అవుతుంది.

సిగ్నల్స్ లేని కారణంగానే..

జీడిమెట్ల బస్సు డిపో వద్ద రెండు సంవత్సరాల క్రితం ఏర్పాటుచేసిన సిగ్నల్ పనిచేయని కారణంగా ఈ చౌరస్తాలో రోడ్డుదాటడం నరకయాతనగా మారుతుంది. నాలుగువైపుల నుంచి వాహనాలు అడ్డదిడ్డంగా, అతివేగంగా, రాష్ డ్రైవింగ్ వల్ల ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని రోడ్డు దాటాల్సిన దుస్థితి నెలకొంది. అలాగే పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ పోలీస్‌ని ఏర్పాటు చేయకపోవడంతోనే ఇబ్బందులు వాటిల్లుతున్నాయని పలువురు మండిపడుతున్నారు. రద్దీ చౌరస్తాల్లో సిగ్నల్‌ను ఏర్పాటుచేయాలి కోరుతున్నారు. పెరిగిన ట్రాఫిక్‌ను దృష్టిలో పెట్టుకొని సిగ్నల్స్ ఏర్పాటుచేయాలని పలువురు కోరుతున్నారు.

ఏదో ఒక ప్రమాదం..

ఐడీసీఓఎల్ నుంచి సూరారం మల్లారెడ్డి ఆసుపత్రి వరకు నిత్యం ఏదో ఒక ప్రమాదం జరుగుతూనే ఉంది.

ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోవడంలో ట్రాఫిక్ పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. ట్రాఫిక్ పోలీసులు, ట్రాఫిక్‌ను దృష్టిలో పెట్టుకొని అవసరమైన కూడళ్లలో సిగ్నల్ ఏర్పాటుచేయాలని, ట్రాఫిక్ జాం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు అంటున్నారు.


జీడిమెట్ల బస్సు డిపో చౌరస్తాలో అడ్డదిడ్డంగా వాహనాలు


డిపో వద్ద పనిచేయని సిగ్నల్స్

సిగ్నల్స్‌ను పునరుద్ధరించాలి



జీడిమెట్ల బస్సు డిపో చౌరస్తాలో ట్రాఫిక్ రద్దీగా ఉండటంతో ప్రమాదాలు చోటుచేసుకొంటున్నాయి. ఇక్కడ ఏర్పాటు చేసిన సిగ్నల్స్ మూడు సంవత్సరాలు కావస్తున్నా పనిచేయని కారణంగా ప్రమాదాలు చోటుచేసుకొంటున్నాయి.

- జి. భాస్కర్, స్థానికుడు

చర్యలు తీసుకోవాలి



ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. రాష్ డ్రైవింగ్, డ్రంకెన్ డ్రైవ్, ట్రిపుల్ డ్రైవింగ్‌లపై నిఘా ఉంచి, జరిమానాలు విధించాలి. ప్రతిఒక్కరూ బాధ్యతతో ట్రాఫిక్ రూల్స్ పాటించాలి.

- అంజన్న, టీఎస్ఐఐసీ కాలనీ



సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్న శ్రీశైలంగౌడ్

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

షాపూర్‌నగర్, మార్చి 24(ఆంధ్రజ్యోతి): అర్హులైన లబ్దిదారులు ప్రతిఒక్కరూ సీఎంఆర్ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోవాలని కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. సోమవారం షాపూర్‌నగర్‌లోని ఆయన నివాసం వద్ద జరిగిన కార్యక్రమంలో ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందిన ఒరిగంటి వెంకట రామరాజుకు రూ. 60వేలు, జి.లక్ష్మమ్మకు రూ. 35వేల చెక్కులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి ప్రభు త్వం పెద్దపీట వేసిందన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

పార్కును అభివృద్ధి చేయాలని వినతి

జీడిమెట్ల, మార్చి 24(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ సర్కిల్ సుభాష్‌నగర్ డివిజన్ వసంతటూల్స్ రోడ్ లోని జీహెచ్ఎంసీ పార్కును అభివృద్ధి చేయాలని మాజీ కౌన్సిలర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు బొబ్బా రంగారావు ఉపకమిషనర్ నర్సింహ్మకు సోమవారం వినతిపత్రం అందచేశారు. 2005లో ప్రభుత్వ నిధులతో పార్కు చుట్టూ ప్రహరీ నిర్మించామని తెలిపారు. పార్కులో ఆట వస్తువులు, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని కోరారు. పార్కులో సాయంత్రం మందుబాబులు, గంజాయి బ్యాచ్‌లు వీరవిహారం చేస్తున్నారని, దీంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారన్నారు. వెంటనే పార్కును అభివృద్ధి చేసి అందుబాటులోకి తీసుకు రావాలని ఆయన కోరారు. చర్యలు తీసుకుంటామని ఉప కమిషనర్ హామీ ఇచ్చారు.



ఉప కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న మాజీ కౌన్సిలర్ బి.రంగారావు


రోడ్డుపై పేరుకుపోయిన చెత్త కుప్పలు

చెత్తను తొలగించేలా చర్యలు తీసుకోవాలి

కుత్బుల్లాపూర్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని బాపునగర్‌లో పారిశుధ్య వ్యవస్థ అధ్వానంగా మారింది. కాలనీకి చెత్త సేకరణ కోసం స్వచ్ఛ ఆటోలు సరిగా రాకపోవడంతో స్థానికులు కాలనీలోని రోడ్ నంబర్ 5 వద్ద పడేస్తున్నారు. వారానికోసారైనా ఆ చెత్తను పారిశుధ్య సిబ్బంది తొలగించకపోవడంతో దుర్వాసన వెదజల్లుతోందని స్థానికులు తెలుపుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి చెత్తను తొలగించేలా చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు కోరుతున్నారు.


భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నేతలు

ఘనంగా అమరవీరుల దినోత్సవం

దుండిగల్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి) : భరతమాత ముద్దుబిడ్డలు భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లు ఉరికొయ్యను ముద్దాడిన మార్చి 23 అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని వారికి ఘన నివాళి అర్పించారు. ఆదివారం ప్రగతినగర్‌లో భగత్‌సింగ్ విగ్రహం వద్ద వీర్ భగత్ సేవక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డా.ఎంఆర్ఎస్ రాజు, సేవక్ అసోసియేషన్ కార్యకర్తలు, వీహెచ్‌పీ, ఆర్ఎస్ఎస్, బీజేపీ, బీఆర్ఎస్‌లకు చెందిన నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

అక్రమ నిర్మాణాలను తొలగించాలి

- బీజేపీ నాయకుల డిమాండ్

కుత్బుల్లాపూర్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి) : భగత్‌సింగ్‌నగర్ దోబీఘాట్ స్థలంలో పార్కు ఏర్పాటు చేయాలని బీజేపీ నాయకులు ఆకుల సతీష్, నల్ల జయశంకర్ గౌడ్‌లు కోరారు. గాజులరామారం సర్కిల్ చింతల్ డివిజన్ భగత్‌సింగ్‌నగర్‌లోని సుమారు 2 వేల గజాల స్థలంలో దోబీ ఘాట్ ఉండేది. సదరు స్థలాన్ని కొందరు రాజకీయ నాయకులు కబ్జాలకు పాల్పడి గదులను నిర్మించారని సోమవారం ఉప కమిషనర్ మల్లారెడ్డిని కలిసి ఫిర్యాదు చేశారు. స్థానికులతో కలిసి ఆక్రమణలను జరుగుతున్న ప్రాంతంలో పాదయాత్ర చేసి స్థానికుల ద్వారా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొగుళ్లకుంటలోని దోబీ ఘాట్ ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లు ఆక్రమణకు గురవుతున్నాయని, గదులను నిర్మించి క్రయ, విక్రయాలు జరుపుతున్నారని ఆరోపించారు. గతంలో ఈ విషయంపై ఫిర్యాదు చేసినా సంబంధిత అధికారులు పట్టించుకోలేదని, సత్వరమే చర్యలు తీసుకోవాలని కోరారు. ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లోని అక్రమ నిర్మాణాలను తొలగించి ప్రజల అవసరమైన పార్కును ఏర్పాటు చేయాలన్నారు. జగద్గిరిగుట్ట నుంచి వచ్చే 30 ఫీట్ల నాలాను పునరుద్ధరించాలని కోరారు. స్పందించకుంటే హైడ్రా అధికారులను ఆశ్రయించి ఫిర్యాదు చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సదానంద, పత్తి సతీష్, రాజేష్ చారి, పులి బలరాం, జితేందర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, ఆదిత్య, శ్యామ్, ఈశ్వర్‌రెడ్డి, రామ్‌సాయి తదితరులు పాల్గొన్నారు.


డీసీ మల్లారెడ్డికి ఫిర్యాదు చేస్తున్న బీజేపీ నాయకులు

మున్సిపల్ ఉద్యోగికి దేహశుద్ధి

పేట్ బషీరాబాద్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి) : చేసేది మున్సిపల్ కార్యాలయంలో తాత్కాలిక ఉద్యోగం.. కానీ ప్రవృత్తి మాత్రం దొంగతనంగా మార్చుకున్నాడు. చివరకు స్థానికులకు దొరకడంతో దేహశుద్ధి చేసి పోలీసులు అప్పగించారు. కొంపల్లి మున్సిపల్‌లో అశ్విని కాలనీలో నివాసముంటున్న నాగేశ్వరరావు మధ్యాహ్నం పాఠశాల నుంచి కుమార్తెను తీసుకురావడానికి వెళ్లాడు. ఆ సమయంలో అక్కడికి వచ్చిన కొంపల్లి మున్సిపల్ పారిశుధ్య విభాగానికి చెందిన కార్తీక్.. నాగేశ్వరరావు ఇంట్లోకి చొరబడి నగలు, నగదు దొంగిలించేందుకు యత్నించాడు. స్కూల్ నుంచి నాగేశ్వరరావు ఇంటికి చేరుకోగానే ఇంటిలోంచి కార్తీక్ బయటకు వెళ్తూ కనిపించాడు. ఇక్కడికి ఎందుకు వచ్చావని ప్రశ్నిస్తే ఇంటి పన్ను కోసమని తడబడుతూ సమాధానం ఇచ్చాడు. దీంతో అనుమానించిన నాగేశ్వరరావు ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువా తలుపులు తెరిచి ఉండటం, దుస్తులు చిందరవందరగా పడి ఉండటంతో బయటకు వచ్చి అతడిని నిలదీశాడు. దీంతో భయాందోళనకు గురైన కార్తీక్ దొంగిలించిన సొత్తును అప్పగించి చేసిన నేరాన్ని అంగీకరించాడు. ఇది గమనించిన స్థానికులు కార్తీక్‌ను పోలీసులకు సమాచారం అందించారు.

చల్లబడిన వాతావరణం

కుత్బుల్లాపూర్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి) : ఈ వేసవిలో ప్రతి రోజు 39, 40 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్న విషయం తెలిసిందే. శుక్రవారం రాత్రి వర్షం కురిసినప్పటికీ శని, ఆదివారాల్లో మళ్లీ ఎండలు దంచికొట్టాయి. అయితే సోమవారం మధ్యాహ్నం నుంచి వాతావరణంలో ఒక్కసారిగా మార్పు వచ్చింది. ఆకాశమంతా మబ్బులు కమ్ముకుని వాతావరణం చల్లబడింది. దీంతో ప్రజలు ఎండనుంచి కొంత ఉపశమనం పొందారు.


ఆకాశంలో మబ్బులతో చల్లబడిన వాతావరణం

సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

- సీడీఎస్ అనిల్‌చౌహాన్

అల్వాల్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): నేటి యుద్ధభూమిలో మనుగడ సాధించాలంటే నూతన సాంకేతికతను ఎప్పటికప్పుడు అందిపుచ్చుకోవాలని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్(సీడీఎస్) అనిల్‌చౌహాన్ అన్నారు. సికింద్రాబాద్ సీడీఎంలో హయ్యర్ డిఫెన్స్ మేనేజ్‌మెంట్-20లో చేరుతున్న అధికారులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. భద్రతా సవాళ్లను పరిష్కరించడానికి వేగంగా మారుతున్న సంప్రదాయేతర ముప్పును ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ ద్వారా వర్గీకరించి సాంకేతిక పురోగతిని సాధించే దార్శనిక నాయకత్వం గురించి తెలిపారు. దేశ జాతీయ భద్రతా వ్యూహాన్ని రూపొందించడంలో భారత సాయుధ దళాల పాత్ర ప్రాముఖ్యతను వివరించారు. సాయుధ దళాల కోసం విజన్ 2047 ఉమ్మడి సిద్ధాంతాలు, రక్షణ, సైనిక విధానాలు రోడ్డు మ్యాప్ దృక్పథాన్ని తెలిపారు. జనరల్ అనిల్ చౌహాన్ మిత్రదేశాల అధికారులతో సహా సీడీఎం అధ్యాపకులు, కోర్స్‌లో పాల్గొన్న అధికారులతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. కార్యక్రమంలో సీడీఎం కమాండెంట్ హర్ష్ చిబ్బర్, త్రివిధ దళాల అధికారులు పాల్గొన్నారు.

వేర్వేరు ఘటనల్లో ఇద్దరి మృతి

- అనుమానాస్పద స్థితిలో మహిళ ఆత్మహత్య

మియాపూర్, మార్చి 24(ఆంధ్రజ్యోతి): ఓ మహిళ అనుమానాస్పద స్థితిలో మృతిచెందిన సంఘటన మియాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మీర్జాన్‌పేట్ గ్రామానికి చెందిన అన్నమయ్య పద్మ దంపతుల కుమార్తె భవాని (20) అల్లాదుర్గంకు చెందిన అశోక్‌తో వివాహం జరిగింది. వీరు నగరానికి వచ్చి మియాపూర్ స్టాలిన్‌నగర్‌లో నివసిస్తున్నారు. వీరికి 8నెలల కుమార్తె ఉండగా, అశోక్ ప్లంబర్ పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో ఆదివారం సాయంత్రం 6గంటలకు భర్త అశోక్ రేషన్ బియ్యం తీసుకు రావడానికి బయటికి వెళ్లాడు. అయితే తిరిగి వచ్చి చూసే సరికి భవాని ఇంట్లో కిటికీకి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. స్థానికుల సాయంతో తలుపులు బద్దలుకొట్టి కిందకు దింపి చూడగా భవాని మృతిచెంది ఉంది. సమాచారం అందుకున్న మియాపూర్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. మృతురాలి తండ్రి భార్యభర్తల మధ్య మనస్పర్థలు తట్టుకోలేక తన కుమార్తె ఆత్మహత్య చేసుకుందని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


భవాని (ఫైల్)

- మరో సంఘటనలో రెండో అంతస్తు నుంచి పడి ..

రెండో అంతస్తుపై నుంచి కిందపడి ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన మియాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని మయూరినగర్ దివ్యశక్తి అపార్ట్‌మెంట్‌లో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం... పి.శ్రీనివాసరాజు (53) అపార్ట్‌మెంట్‌లోని ఫ్లాట్‌నెంబర్ 203లో కుటుంబ సభ్యులతో నివసిస్తున్నాడు. కాగా వాకింగ్ చేసేందుకు ఆయన బయటకు రాగా, రెండవ అంతస్తు నుండి కిందపడిపోయాడు. అక్కడ స్థానికులు చూసి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వెంటనే దగ్గరలోని ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు.

కొంతకాలంగా శ్రీనివాసరాజు అనారోగ్యంతో బాధపడుతున్నాడని, రెండవ అంతస్తు నుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడిఉంటాడని భార్య పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


శ్రీనివాసరాజు

ప్రజావాణికి 23 ఫిర్యాదులు

కుత్బుల్లాపూర్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్లలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలో ఇంజినీరింగ్ విభాగానికి 5, టౌన్ ప్లానింగ్‌కు 4, పారిశుధ్యానికి సంబంధించి ఒకటి, విద్యుత్ విభాగానికి ఒక దరఖాస్తు వచ్చినట్లు డీసీ నర్సింహ తెలిపారు. అలాగే గాజులరామారం సర్కిల్ పరిధిలో ఇంజినీరింగ్ విభాగానికి 3, టౌన్ ప్లానింగ్‌కు 7, పారిశుధ్యానికి సంబంధించి 2, మొత్తం 12 దరఖాస్తులు వచ్చాయని డీసీ మల్లారెడ్డి వెల్లడించారు. ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తక్షణమే పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.

మెయిన్‌వాల్స్, నీటిపైపులు..

పేట్‌బషీరాబాద్, మార్చి 24(ఆంధ్రజ్యోతి): రాంగారెడ్డినగర్ డివిజన్‌లోని ఐడీపీఎల్, కుత్బుల్లాపూర్ జలమండలి కార్యాలయంలో సోమవారం ప్రజావాణిలో షాపూర్‌నగర్, గాజులరామారం, చింతల్, సుచిత్రా, జీడిమెట్ల ప్రాంతాల్లోని ప్రజలు మెయిన్‌వాల్స్ నూతనంగా నీటిపైపులు, మురుగునీటి వ్యవస్థను మెరుగుపరచాలని అధికారులకు ఫిర్యాదుచేశారు. త్వరలోనే వాటి పరిష్కారానికి కృషి చేస్తామని అధికారులు అన్నారు.



సైకిళ్లను పంపిణీ చేస్తున్న దరువు అంజన్న

విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

గాజులరామారం, మార్చి 24 (ఆంధ్రజ్యోతి) : ట్రస్ట్ కేర్ ఫౌండేషన్ సభ్యులు గాజులరామారం ప్రాథమిక పాఠశాలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు చేయూతనందించేందుకు ముందుకు వచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఓయూ జేఏసీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు దరువు అంజన్న హాజరై ట్రస్ట్ ఫౌండర్ అంజనేయులుతో కలిసి విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయులు సురేష్, ట్రస్ట్ సభ్యులు ఆశాలత, రాధిక, శ్రీజ, ఐశ్వర్య, ఉపాధ్యాయులు రమాదేవి, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.


మేడ్చల్ కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేస్తున్న లెనిన్‌నగర్ వాసులు

శ్మశాన వాటికలకు స్థలం కేటాయించాలి

జీడిమెట్ల, మార్చి 24(ఆంధ్రజ్యోతి): గాజులరామారం సర్కిల్ జగద్గిరిగుట్ట డివిజన్ లెనిన్‌నగర్ వాసులకు శ్మశాన వాటికలు, బతుకమ్మ కుంటల నిర్మాణానికి కబ్జాకు గురవుతున్న పరికిచెరువు స్థలాన్ని కేటాయించాలని లెనిన్ నగర్ రెసిడెన్షియల్ వెలేర్ అసోసియేషన్ నాయకులు సోమవారం మేడ్చల్ కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందచేశారు. జగద్గిరిగుట్ట ప్రాంతంలోని సర్వే నంబర్ 348/1లో ఉన్న స్థలంలో ముస్లీం, హిందులకు శ్మశాన వాటికల నిర్మాణానికి నాలుగు ఎకరాలు కేటాయించాలని, స్మశాన వాటికలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు. అదేవిధంగా బతుకమ్మకుంట నిర్మాణం కోసం వెయ్యి గజాల స్థలాన్ని కేటాయించాలని కోరగా, తప్పకుండా పరిశీలిస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సొంటిరెడ్డి రామిరెడ్డి, బోయిన వెంకటేష్ ముదిరాజ్, జీవీ.శ్రీనివాస్ యాదవ్, చుట్టూరి ప్రసాద్, వనం సాంబరాజు ముదిరాజు, తారాసింగ్, నాయక్, ప్రసాద్, భాస్కర్ ముదిరాజ్, తౌర్యనాయక్, రజాక్, రహీం పాల్గొన్నారు.



ఆశా వర్కర్ల నిర్బంధం

ఆశా వర్కర్లకు రూ.26 వేల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మేడ్చల్ డైరెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించడానికి వెళ్తున్న సీఐటీయూ నాయకులు, ఆశా వర్కర్లను బాచుపల్లి పోలీసులు అరెస్ట్ చేసి నిర్బంధించారు.

- నిజాంపేట్, (ఆంధ్రజ్యోతి)

మట్టి కుప్పలను తొలగించాలి

అయోధ్యనగర్‌లో నాలాలో నుంచి తీసిన వ్యర్థాలను నాలా పక్కనే పడవేయడంతో ఆ దారిన వెళ్ళేవారు ముక్కులు మూసుకుని వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. ఇటీవల కురిసిన అకాల వర్షాలకు ఈ వ్యర్థాలు వర్షపు నీటితో కలసి మళ్ళీ నాలాలో చేరుతుంది. మట్టి కుప్పలను సకాలంలో తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

- పేట్‌బషీరాబాద్, ఆంధ్రజ్యోతి



పేరుకుపోయిన చెత్తా చెదారం

జీడిమెట్ల డివిజన్‌లోని వసంతవిహార్ కాలనీలో రోడ్లు శుభ్రం చేయకపోవడంతో చెత్త చెదారం పేరుకుపోయింది. కాలనీలో రోడ్లను శుభ్రం చేయాల్సిన సిబ్బంది పట్టించుకోవడం లేదని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి కాలనీలో పేరుకుపోయిన చెత్తచెదారంను తొలగించాలని కోరుతున్నారు.

- పేట్‌బషీరాబాద్, ఆంధ్రజ్యోతి

